494) మాళవిగౌళ/కురంజి

ప|| వీధులవీధులనెల్లా విష్ణుడు సంచరించీని। పోది మాని కన్నగత్తై పొండు మేరసురలు ||

చ|| తేరుమీద నెక్కి నేడు దేవోత్తముడు వాడె। సారమైన శంఖచక్ర శార్ఙ్గాయుధము లవే।
కారుకమ్మీ నాకాసాన గరుడధ్వజం బదే। పారరో దానవులాల పంతములు విడిచి ||

చ|| దండవెట్టి నల్లవాడే దైవాలరాయడు। దండి నెట్టెపుజుట్లతపారపుచుంగు లవే।
కొండవంటిరథ మదె కొనపైడికుండలవే। గుండుగూలి విరుగరో గొబ్బున దైతేయులు ||

చ|| విజయశంఖము వట్టె పీడె శ్రీవేంకటేశుడు। భజన నలమేల్మంగ పలుమారు మెచ్చీనదె।
త్రిజగాన నాతని జేరినదాసు లిదె వీరె। గజబెజ లిక నుడుగరో రాక్షసులు ||